# సమ్మెట ఉమాదేవి కథానికలు



# Sammeta Umadevi Kathalu
(An anthology of short stories)

First Edition : 2020
© Authors

Copies: 1000
Book price : Rs. 160/- $10

For Copies :

Sammeta Umadevi
C|o Sri BD Krishna, H.No 3-2-353,
2nd Floor , Swamy Vivekananda Street,
RP Road, Secunderabad-500003
Mobile No : 98494057
Email: sammetaumadevi@gmail.com
&
All Leading Book Shops

Cover Design

D.T.P. & Type Setting
Pukkalla Ramakrishna

Published By
Kaveerna Publications
Hyderabad
Cell No: 9849406722

Printed at :

# కథా సరళి


| | |
|---|---|
| తడి | 13 |
| వెన్నెల లోగిలి | 24 |
| నీ వాకిట తులసినోయీ ! | 35 |
| జీవన హేల | 46 |
| పంచుకునేందుకు | 53 |
| చర్విత చర్వణం | 65 |
| పితృదేవోభవ | 77 |
| నా కంటి నీటి ముత్యమా ! | 86 |
| ఓ అబ్బాయి పెళ్ళి కథ | 98 |
| బురద | 109 |
| అంతా ప్రశాంతం | 118 |
| హృదయమనే కోవెలలో ! | 129 |
| నిన్ను నిన్నుగా ప్రేమించుటకు | 138 |
| ప్రవాహం | 149 |

# తడి

మంచి ఎండలో క్యాంపుకి వెళ్ళి వచ్చాడేమో చంద్రానికి దాహంతో గొంతు పిడచగొట్టుకు పోతున్నది. ఆఫీసుకు చేరుకున్న వెంటనే అక్కడ టేబిల్ మీద కనపడ్డ మంచినీళ్ళ సీసాను అందుకున్నాడు. మూత విప్పి ఆత్రంగా తాగబోయాడు.

"సార్ అది నా బాటిల్.." అతనెక్కడ తాగేస్తాడోనని కంగారు కంగారుగా అరిచాడు రాజారావు. తప్పు చేసినవాడిలా ఉలిక్కిపడి తాగడం ఆపేసాడు చంద్రం. అయోమయంగా అతని వంక చూసాడు. అది అతని నీళ్ళ సీసా అని చంద్రానికి ముందే తెలుసు. కానీ కాస్త చనువు తీసుకుని తాగబోయాడు. "మంచినీళ్ళ భాగ్యానికి అట్లా అరిచాడేమిటి?"అని ముడుచుకుపోయాడు. కళ్ళల్లో నీళ్ళు తిరిగినంత పనయ్యింది. చాలా అసహనంగా అనిపించి కించపడ్డాడు.

"ఏమనుకోకండి. అవి నేను ఇంటినుండి తెచ్చుకున్న నీళ్ళు." అన్నాడు మొహమాటం లేకుండా. చంద్రం ముఖం చూసి క్లర్క్ రామారావు, రాజమ్మా! సూపరింటెండెంట్ సార్‌కు మంచినీళ్ళంట ఇవ్వు.." అంటూ అరిచాడు.

రాజమ్మ అతి జాగ్రత్తగా గ్లాసులో సగానికి కాస్త అటూఇటుగా మంచినీళ్ళు తెచ్చిచ్చింది. రాజమ్మ ఇచ్చిన నీళ్ళతో దాహం తీరలేదు. "గా నీళ్ళోనికి ఎన్ని సార్లు ఫోన్లు జేసినా ఒగనాడస్తే ఒగనాడు వస్తల్లేడు. జర చూసి వాడుకోండ్రి. అటెంక తాగనీకి గుక్కనీళ్ళు సుత దొరకవ్ అని పెద్దసార్ మస్తు కోపం చేస్తున్నడు." అన్నది రాజమ్మ. ఆమె మాటలు విన్నాక ఇంకా నీళ్ళు కావాలి అని అడగాలనిపించలేదు. తన టేబిల్ దగ్గరకు వెళ్ళి పని మొదలు పెట్టాడేగానీ.. వుండుండీ.. తాను నీళ్ళు తాగబోతుంటే అభ్యంతరపెట్టిన రాజారావు అరుపే గుర్తుకు రాసాగింది. చాలా అవమానంగా, అసహనంగా వుంది. ఏదో తెలియని

అలజడి.. మొదలయ్యింది. పనిమీదకు మనసు మళ్ళలేదు. కానీ తప్పదు. గబాగబా రిపోర్టు తయారు చేసుకుని, కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కి వెళ్ళి, జెడ్‌పిలో మీటింగ్‌కి హాజరవ్వాలి. అన్యమనస్కంగా రిపోర్టు తయారు చేసుకుని, ఎమ్‌డీవోతో సంతకం చేయించుకున్నాడు. మళ్ళీ దాహం వెయ్యసాగింది. ఎందుకో నీళ్ళు తాగాలన్నా.. నీళ్ళిమ్మని అడగాలన్నా భయం వేసింది. రాజమ్మను నీళ్ళు అడగాలనిపించలేదు. చంద్రం తెచ్చుకున్న నీళ్ళు క్యాంపుకు వెళ్ళినప్పుడు దారిలో ఎమ్‌డీవో, అతనూ తాగేసారు.

దాహంతో అలాగే ఇవతలి వైపు నుండి రైల్వేస్టేషన్‌కి వెళ్ళాడు. ఊరంతా స్టేషన్‌కి రెండో వైపునే వుంటుంది. నీళ్ళ ప్యాకెట్లు అటు వైపునే అమ్ముతారు. వేడెక్కిన రేడియేటర్‌లా అయ్యింది అతని శరీరం. నీళ్ళకోసం తపించిపోతున్నాడు. చల్లని నీళ్ళు వచ్చే పంపు ఏదైనా వుంటే ముఖంపై మనసారా చల్లుకుని, కడుపారా నీళ్ళు తాగాలనిపించింది. పంపు ఎక్కడవుందో వెతుక్కుని వెళ్దాం అనుకునేంతలో ఆనవాయితీకి భిన్నంగా.. కేవలం అరగంట మాత్రమే ఆలస్యంతో రైలు వచ్చేసింది.

సీటు వెతుక్కుని చంద్రం కూర్చున్నాడేగానీ.. చిన్నపిల్లాడిలా ఉక్రోషంతో కొట్టుకుంటున్నాడు. "నీళ్ళ భాగ్యానికి నిర్మొహమాటంగా తాగొద్దని చెప్పేసాడు. అలా ఎలా చెప్పగలిగాడు? క్రితం నెల చెల్లి పెళ్ళి కుదిరింది. తాంబూలాలు పుచ్చుకుంటున్నాము, సమయానికి డబ్బులు సర్దుబాటు కాలేదు అని బాధపడుతుంటే.. ఇదే రాజారావు తనకు యాభైవేలు సర్దిన విషయం గుర్తుకువచ్చింది. అలాంటిది నీళ్ళ దగ్గరకు వచ్చేసరికి ఇలా మారి పోయాడేమిటి? ఎంత మొహమాటం లేకుండా ఎట్లా వద్దనగలిగాడు? తనకెంతో దాహం వేసినందుకేగా నీళ్ళు తాగబోయాడు. సాటి వ్యక్తి దాహంతో బాధపడుతుంటే గుక్కెడు మంచినీళ్ళు ఇవ్వలేనంత కఠినంగా మనుషులు ఎట్లా వుండగలుగుతారు? రాజారావు ఎన్నోసార్లు అవకతవకలుగా రిపోర్టులు తయారు చేస్తే.. తాను సరిచేసి ఎన్ని పనులు నేర్పాడని! రాజమ్మ మాత్రం.. లెక్కలేనన్ని సార్లు తన సహాయం పొందింది. ఆమె కూడా.. తనకు జొన్నరొట్టెలు ఇష్టమని ఎన్నోసార్లు తెచ్చిపెట్టేది. తనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు టీలు, టిఫెన్లు తెచ్చి పెడుతుంటుంది. అలాంటిది.. ఇవాళ గ్లాసునిండా నీళ్ళు ఇవ్వడానికి ఆమెకు ఎందుకు చెయ్యి రాలేదు. ఛ.. ఛ! ఈ మనుషులంతే! ఇదంతా మరచిపోవాలి.' తల విదిలించాడు. కిటికిలోనుండి ప్రకృతిని చూడసాగాడు. కాషాయపు ఎరుపు రంగులో గుత్తులు గుత్తులుగా వేలాడుతున్న ఈతపండ్లనూ, నల్లకుండలను వేలాడేసిన తాటిచెట్లనూ, వెనక్కు వేగంగా తరలిపోతున్న కరెంటు స్తంభాలను, చెట్లనూ చూస్తూ.. అన్నీ

# నీ వాకిట తులసినోయీ ..!

ఎఫ్బీకి లాగిన్ అవ్వగానే మొదట తులసి నుండి వచ్చిన మెస్సేజ్ చూసుకోవడం అలవాటయిపోయింది నివేదితకి. తులసీ మల్హోత్రా నివేదిత ముఖపుస్తక మిత్రురాలు. ఈ ఆధునిక అంతర్జాల అల్లికలో చాలా సాధారణంగా మొదలవుతున్న స్నేహాలు గొప్ప బంధాలుగా మారిపోతున్నాయి. ఇదే అంతర్జాలాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నేరాలకు పాల్పడుతున్నారన్నది వేరే విషయం. రోజుకు ఇద్దరో, ముగ్గురో ఫ్రెండ్షిప్ రిక్వెస్టులు పంపడం, వాటిని తాను పట్టించుకోకపోవడం నివేదితకు మామూలే. కానీ, ఆ రోజు తన ఇన్‌బాక్స్‌లో ఒక మెస్సేజ్ అమితంగా ఆకర్షించింది ఆమెను.

"కాలక్షేపం కోసం కాదు మిత్రమా! మీ స్నేహాన్ని కాంక్షించేది. కుదిపేసే అలజడి నుండి బయటపడడానికి, దుఖఃపు కెరటాలను దాటుకుని ఒడ్డుకు చేరుకోవడానికి!" ఇంగ్లీష్‌లో టైపు చేసిన హిందీ మెస్సేజ్ చూసి కలవరపడింది. ఆమె ప్రొఫైల్ పిక్ చూసింది. చాలా అందంగా.. గంభీరంగా ఉంది తులసి ఫొటో. నిర్మలంగా చూస్తున్న ఆమె కళ్ళు.. ఆమె టైమ్ లైన్‌లో అక్కడక్కడా ఆమె రాసుకున్న కవితాత్మక వ్యాఖ్యలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వెంటనే ఆమె స్నేహానికి ఆమోదం తెలిపింది. ఓ అందమైన పుష్పగుచ్ఛాన్ని పంపీ.. "స్నేహపుస్తకానికి స్వాగతం తులసీజీ!" అని పెట్టింది. ఆమె సంతోషాన్ని వ్యక్తపరుస్తూ బదులిచ్చింది. వారి పరిచయం పెరిగి కొన్ని చిరు సందేశాల ఆనందాల తరువాత.. ఓ రోజు తానే సంభాషణ ప్రారంభించింది తులసి.

"నేనో ఒంటరి జీవిని నివేదితా! ఎవరితోనైనా స్నేహం చేయాలంటే చాలా మొహమాట పడతాను. బయటకు పెద్దగా వెళ్ళను. ఎప్పుడూ ఇల్లూ.. ఉద్యోగం..

ఈ ఒంటరితనం నాకు పిచ్చెక్కిస్తుంది. అందుకే ఈ సోషల్ మీడియా నాకు కొందరు మంచి మిత్రులను ఇస్తుందని ఆశపడ్డాను. అందుకు మిమ్మల్ని ఎంచుకున్నాను."

నివేదిత తులసిని "మీరు ఎందుకు ఒంటరి జీవి అయ్యారు?" అని అడగలేదు. చెప్పాలనిపిస్తే తానే చెబుతుందని అనుకున్నది. సంభాషణ కాసేపు ఇంగ్లీష్‌లో, కాసేపు హిందీలోను సాగుతున్నది.

"మీరే కాదు! ఇప్పుడు చాలామంది పలు కారణాలవల్ల ఒంటరి వాళ్ళయిపోతున్నారు. చిన్న వయసులోనే పిల్లలు చదువులంటూ బయటకు వెళ్ళి ఇంటికి దూరమవుతున్నారు. చదువయ్యాక ఉద్యోగాలు వచ్చో.. లేదా పెళ్ళిళు ్ళచేసుకునో.. వేరే ప్రదేశానికో విదేశానికో వెళ్ళిపోతున్నారు. ఉద్యోగస్థురాలు కానీ ఇల్లాలు ఒంటరిగా మిగిలిపోతున్నది. ఉద్యోగస్థులయిన ఆడా, మగా కూడా ఇల్లు చేరగానే.. ఒంటరి గూడు బావురుమంటున్నదని ముడుచుకుపోతున్నారు. ఈ సాంకేతికత ఇస్తున్న ఆధునిక సౌకర్యాలకు అలవాటు పడి ఒంటరితనాన్ని దూరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆడవాళ్ళకయినా, మగవాళ్ళకయినా ఇవ్వాళ సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు నిత్యావసర వస్తు సేవలుగా మారిపోయాయి. ప్రపంచంలో నేనొక్కదాన్నే ఒంటరిని అని మాత్రం దిగులు పెట్టుకోకండి. మీకు సందేహమేమీ వద్దు. నేను మీకు మంచి స్నేహితురాలినవుతానని మాట ఇస్తున్నాను.."

"సో హ్యాపీ నివేదితా!" తులసి సంబరపడింది

చాలా తరుచుగా ఇద్దరూ ఏదో చాట్ చేసుకుంటున్నారు. నివేదిత లైఫ్ ఇన్సూరెన్సులో పనిచేస్తున్నది. మధ్య మధ్య ఏవో సేవా కార్యక్రమాలతో బిజీగా వుంటుంది. ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చి పనులన్నీ చేసుకుని, పిల్లల హోంవర్కులు చేయించి.. అన్నంపెట్టి, పక్కలు సిద్ధంచేసి నిద్రపోయేముందు పోస్టింగ్స్ చూసుకుంటుంది. ఆ రోజు తులసికి మంచి పూలగుత్తి పంపింది.

"కిదర్ మిల్తే హై ఆప్ కూ.. ఇత్నా ప్యారీ ప్యారీ ఫూల్ నివేదితాజీ? బహుత్ షుక్రియా! మై బహుత్ కుషీ హూ! ఆప్ మేరీ సహేలి బన్ గయీనా!" అంటూ తానూ ఓ పూలగుత్తి పంపింది.

"మీతో స్నేహం నాకు ఆనందమే తులసీ! చాలా భావాత్మకంగా వుంటాయి మీ పోస్టింగ్స్."

"ఎందుకు మొహమాటపడతారు నివేదితా? భావాత్మకంగానే కాదు, దుఃఖ పూరితంగా కూడా వుంటాయని చెప్పండి!" అంటూ మరో రెండు కవితలు

# పంచుకునేందుకు...!

"హమ్మయ్యా! మీరు వచ్చేసారు ఆంటీ! ఇప్పుడ మాకెంతో ధైర్యంగా వుంది." ఎయిర్‌పోర్ట్ నుండి వాసంతిని ఇంటికి తీసుకొస్తూ శ్రవణ్ అన్నాడు.

నెలలు నిండి పనులు చేసుకోలేక పోతున్న దివిజ సంతోషానికి అంతే లేదు. వడలిపోయి నీరసంగా వున్న తన కూతురు దివిజను చూడగానే దిగులేసింది వాసంతికి. ఇక మనవడు సాందీప్ అమ్మమను చూసి సంబరపడి పోయాడు. రాత్రి బోజనాల దగ్గర..

"అమ్మా! మళ్ళీ బాబే పుట్టబోతున్నాడని చెప్పారు కదా! పేరు నీవే నిర్ణయించాలి." అన్నది దివిజ.

"వీడు సాందీప్ కదా! పుట్టేవాడికి సాకేత్ అని పెట్టుకుందాం." అన్నది.

రెండు రోజుల తరువాత దగ్గరలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వెళ్ళి పుట్టబోయే వాడికి కావలసిన దుస్తులు. టవళ్ళు, డైపర్లు అన్నీ కొనుక్కున్నారు.

"మొదటిసారి సిజేరియన్ అయ్యింది కాబట్టి ఈసారి కూడా సిజేరియన్ తప్పదని సాధారణంగా అనుకునేదే. కానీ ఇక్కడి డాక్టర్లు మీరు అనవసరంగా ఆందోళన పడకండి, మీకు నాచురల్ డెలివరీ తప్పక అవుతుంది అని చెప్పారు. నాచురల్‌గా కావడం కంటే కావలిసిందేముంది అనుకున్నాం ఆంటీ.. కానీ దివిజ ఎందుకో ఏడవ నెల వచ్చిన దగ్గరనుండీ ఏదో ఒక ఇబ్బంది పడుతూనే వున్నది." చెప్పుకొచ్చాడు శ్రవణ్.

"దివిజా! ఇక నువ్వు నిశ్చింతగా వుండు. నీ బాధను పంచుకునేందుకు ఇప్పుడు మీ అమ్మగారున్నారు." అన్నాడు

"తల్లిగా నేనున్నానని పక్కన నిలబడడం తప్ప.. తన అవస్థ తానూ పడాల్సిందే కదా!" మనసులో అనుకున్నది వాసంతి.

తానూ తెచ్చిన పిండివంటలకు తోడు ఏదో ఒకటి వండిపెట్టాలని చూస్తూ..

"ఏదో మీ తరం వాళ్ళు ఇట్లా చదువులంటూ ఉద్యోగాలంటూ విదేశాలకు రాబట్టి మా పెద్దవాళ్ళకు కూడా విదేశీయానం చేసే యోగం వచ్చింది. లేకపోతే మా అంతట మేమేయితే ఎక్కడకూ రాము కదా!" అన్నది వాసంతి.

"ఇక్కడ బాహుబలి సినిమాను చూసాం అమ్మమ్మా!" వచ్చీ రాని మాటలతో మనవాడు ముద్దు ముద్దుగా చెబుతుంటే..

"అమ్మ జర్మన్ థియేటర్‌లో సినిమా ప్రారంభానికి ముందు మన జాతీయ గీతం విని ఆశ్చర్యం, ఆనందం పట్టలేకపోయాను" అని దివిజ చెప్పింది..

"ఆంటీ! ఇక్కడ పశ్చిమ జర్మన్ ఏంబసిలో రాజమండ్రి వాస్తవ్యులు సంస్కృత పండితులయిన శ్రీ దండిబట్ల విశ్వనాథశాస్త్రిగారి చిత్రపటం వున్నది ఆంటీ.. ఫ్రాంక్‌ఫర్డ్‌లో 'జర్మనీ తెలుగువెలుగు' అని ఇక్కడి తెలుగు వాళ్ళు ఏర్పాటు చేసుకున్న సంస్థ కూడా వున్నది." అని శ్రవణ్ చెప్పాడు. వారం రోజులు ఎలా గడిచిపోయాయో.. వాట్సపులకూ ఫోన్లకు అందని ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు.

ఆ రోజు ఉదయం నుండే సన్నని నెప్పులతో చాలా ఇబ్బంది పడుతున్నది. దానితో సాయంత్రం అందరూ డాక్టర్ దగరకు బయలు దేరారు.

తాము చేరుకున్న భవంతిని చూపించి.. ఇదే హాస్పిటల్ అని శ్రవణ్ అనగానే ఆశ్చర్యపోయింది. ఎదురుగా పూలమొక్కలు, ఫౌంటేన్లు, కూర్చోడానికి చక్కటి ఏర్పాట్లు.. అది హాస్పిటల్లాగా అనిపించనే లేదు. "మెల్లగా నడువమ్మా!" దివిజా అంటూ ఆమెతో పాటు ముందుకు అడుగులు వేసింది.

ఆరు బయట వేసిన కుర్చీల్లో కూర్చుని కొందరు ట్రేలల్లో తినుబండారాలు తెచ్చుకుని తింటున్నారు. లోపలికి వెళ్ళడానికి వాటంతట అవే తెరుచుకునే అద్దాల ద్వారాలు. కాస్త ముందుకు వెళ్ళగానే ఒక పక్కన అద్దాల అలమరాల్లో పండ్లూ, కేకులు, రకరకాల బ్రెడ్స్, కూల్‌డ్రింక్స్ అమ్ముతున్న స్టాల్.. తల పైకెత్తి చూస్తే మూడునాలుగు అంతస్థులలో బాల్కనిల్లో పూలతో కనిపిస్తున్న మొక్కలు. ఓ పక్కన రిసెప్షన్ మరో పక్కన లిఫ్టులు. అక్కడక్కడ రాగి రంగు జుట్టుతో కురచ దుస్తుల్లో తెల్లగా మెరసిపోతున్న అమ్మాయిలు. ఐదో, ఆరో నెలల కడుపుతో వున్న అమ్మాయిలు. కొందరయితే పూర్ణ గర్భిణీలు కొందరు. వాళ్ళతో పాటు వచ్చిన మొగవాళ్ళూ కనిపించారు. లిఫ్ట్‌లో పైకి వెళ్ళగానే.. శ్రవణ్ వేసి వున్న అద్దాల తలుపుల దగ్గరకు వెళ్ళి.. మీట నొక్కాడు. కాస్సేపటికి ఒకామె వచ్చి తలుపు తీసి 'హలో' అని చిలుకలా పలికింది. "మాకు ఇవ్వాళా డాక్టర్ అప్పాయింట్

# చర్విత చర్వణం

'మేడమ్ బాగున్నారా?' చనువుగా వచ్చి పక్కన కూర్చున్నాడు స్వామి. అది రైలు. ఏమనడానికి లేదు. ఎంతో దర్పంగా కూర్చున్నాడు. పేపరు తీసి రెండు చేతులు బార్లా జాపి పట్టుకుని చదవసాగాడు. ఆ చేతులు ఇతరులకు తగులుతున్నాయన్న స్పృహ లేదనుకోవాలో? తగిలించడానికే అలా కూర్చున్నాడని అనుకోవాలో? ఇది తరుచూ జరుగుతున్న తంతే! అంత రష్‌గా వున్న రైల్లో సీటు దొరకగానే 'హమ్మయ్యా!' అనుకుని అవని అలా కూర్చున్నదో లేదో ఇలా ఊడిపడ్డాడు ఈ స్వామి. ఇద్దరూ వేరువేరు డిపార్టుమెంట్లలో పని చేస్తున్నా రోజూ ఇద్దరు ప్రయాణం చేసేది అదే వేళలో, అవే రైళ్ళలో..

"ఈ నెల పేమెంట్ అయిపోయిందా మేడమ్?" స్వామి అడిగాడు. ఒళ్ళు మండుతున్నా తమాయించుకుని, "అయిపోయింది సార్! ఎప్పుడో తప్ప నేను పెండింగ్ వుంచను" ఎప్పటిలానే చెప్పింది.

"ఆహా, మీరు కట్టరని కాదుగానీ ఎందుకైనా మంచిదని." అంటూ ముచ్చట్లు మొదలు పెట్టాడు. అవని అయిష్టంగా బదులిస్తున్నది. అతను తనో స్త్రీ పక్కన కూర్చున్నాను, ఆమె ఏమన్నా ఇబ్బంది పడుతుందేమోనన్న స్పృహ లేకుండా రెండు కాళ్ళు విశ్రాంతిగా వదిలేసి ఓ కాలిని విలాసంగా ఊపుతున్నాడు. రైలు కుదుపులు కూడా అవనితో ఓ ఆట ఆడుకుంటున్నాయి. అక్కడ నుండి లేచి వెళ్ళడం మర్యాద కాదనుకుని అతని మాటలను భరిస్తూ బదులిస్తున్నది.

రైలు ముందుకు, ఆమె మనసు తన పరిస్థితులవంకా పరుగులు తీయసాగాయి.

***

"ఫరవాలేదు. మన కాడర్‌కి ఈ మాత్రం అప్పు దొరుకుతుంది కదా అని సంతోషపడుతుంటే ఇన్ని సంతకాలా? నా నామకోటి నేనే రాసుకుంటున్నట్టుంది మేడమ్!" వసుధతో అంటూ నవ్వింది అవని. సంతకాలు పూర్తయ్యాక లోపలకి వెళ్ళి మేనేజర్‌గారికి లోన్ పేపర్లు అందజేసి.. బయట కూర్చుని వసుధతో మాటల్లో పడింది.

కాస్సేపటికి మేనేజర్ గారు పిలుస్తున్నారని అటెండర్ చెప్పగానే ఇద్దరూ వెళ్ళారు.

"ఇందులో స్పౌజ్‌తో నో అబ్జెక్షన్ పేపర్లపై సైన్ చేయించారా?" అడిగాడాయన.

"మా నాన్నగారి నుండి తీసుకొచ్చానండీ.." అన్నది.

"నో, మాకు మీ భర్త దగ్గర నుండే కావాలి.." నిక్కచ్చిగా అంటూ మరో పని చూసుకోసాగాడు.

"ఆయన ఊర్లో లేరండి, వైజాగ్ వెళ్ళారు." చిన్నబుచ్చుకుంటూ అన్నది.

"ఓ అలాగా! అయితే ఆయన వచ్చాకే తీసుకోండి."

"ఈ డబ్బు నాకు చాలా అత్యవసరమండీ. ఆయన ఓ నెలరోజుల వరకూ రారు." ఇరకాటంలో పడ్డట్టుగా గొణికింది.

"చెబుతున్నా కదండీ. వారు వచ్చాకే తీసుకోండి." అతని కంఠంలో ఆ స్తానం ఇచ్చిన అధికారపు నిష్కర్ష. ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా నిలుచుని చివరకు తలవంచుకు చెప్పింది.

"కొన్ని కారణాల వల్ల మేము విడిపోయామండీ! కానీ ఇంకా విడాకులు తీసుకోలేదు. నేను మా నాన్నగారి నుండి మాత్రమే నో అబ్జెక్షన్ ఇవ్వగలను.." కన్నులు చెమ్మగిల్లుతున్నా.. కంఠం వణక్కుండా నిగ్రహించుకుందుకు ప్రయత్నం చేసిందామె.

"ఓ.. అయితే అదే విషయం పేపర్ మీద రాసివ్వండి"

మనుషులు ఇంత నిర్దయగా మాటాడడానికి వారికే కారణాలు వుంటామో గానీ.. కుంగిపోకుండా వుండడానికామె రాయి కాదు.. బేలగా ఏడవడానికి పసిపిల్లా కాదు.. చేయని తప్పుకు తలవంచుకు నడిచి బయటకు వచ్చి.. కన్నీటి పొరల మధ్య అక్షరాలా అదే విషయం రాసి సంతకం పెట్టి ఇచ్చింది. విషయమంతా గమనిస్తున్న వసుధ ఓదార్పుగా చెయ్యి నొక్కింది. ఆఫీస్‌కి ప్రయాణమయ్యారు. అవని గుండెలో తుపాను రేగుతున్నది. వసుధ క్యాంటిన్‌కి

# నా కంటి నీటి ముత్యమా..!

ఇల్లంతా చిందర వందరగా ఉంది. వొలికిన నీళ్ళు.. కంచం విసిరేయ్యగా ఇల్లంతా చిందిన ఎంగిలి మెతుకులు.. నేలను అతుక్కున్న కూరముక్కలు.. తివాచీ వరకు జారిన సాంబారు.. గంధరగోళంగా వున్నది అక్కడ.

ఎప్పటిలా "ఈయనింతే సుమా!" అనుకోలేక పోయిందామె. "హూ.. మళ్ళీ ఈయనగారికి కోపం వచ్చింది. ఇక లేచి ఇల్లు తుడుచుకోవాలి. అతగాడు విసేరెయ్యడం ఎంత సామాన్యమో తాను ఇల్లు తుడుచుకోవడం అంత సాధారణం" అనుకుని కొంగుబిగించి పనిలో పడలేకపోయింది. మనసులో ఏదో హెూరు. ఈ చిరాకులనుండి బయటపడాలన్న ఆరాటం. అలవాటు పడ్డ ధోరణి నుండీ ఎదురు తిరగాలన్న వైఖరి తలెత్తుతున్నది. చెప్పలేని ఉక్రోషం.. కన్నుల నుండీ బయటకు రాని దుఃఖం మనిషిని నలిబిలి చేస్తున్నది. చాలాసేపు అలా కుర్చీలో నిస్సత్తువగా కూర్చుండి పోయింది అలివేణి.

అంతలో పక్కింటి భాస్కరరావు బాబాయిగారికి.. భోజనం పెట్టి రావాలి అని గుర్తుకు వచ్చింది. అకస్మాత్తుగా పక్క ఊరికి వెళ్ళాల్సి వచ్చిన విశాలగారు.. సాయంత్రానికల్లా వచ్చేస్తాను. కాస్త మా మామగారికి భోజనం పెట్టమని చెప్పి వెళ్ళింది. ఆ మెతుకుల మధ్య నుండే నడచి వెళ్ళి.. ఒక గిన్నెలో కొద్దిగా సాంబారు కూరా తీసుకుని.. పక్కింటికి వెళ్ళింది.

"సారీ బాబాయి గారూ! పనుల్లో పడి ఆలస్యమైపోయింది. మీరు భోజనం చేసెయ్యండి." అంటూ భోజనం పెట్టింది. "పరవాలేదమ్మా! పనా పాటా? ఆకలిగా ఏమీలేదు." అన్నారు. ఆయనతో ఏదో పిచ్చాపాటి మాట్లాడుతూ దగ్గరుండి వడ్డించసాగింది. ఇంతలో పక్కనే వున్న పోర్షను నుండి పెద్దగా అరుపులు వినబడ

సాగాయి.

"యూ ఫూల్! నీకు పెళ్ళానికి ఒంట్లో బాగుందో లేదో అక్కరలేదురా! నా డబ్బులు కావాలి గానీ నా గురించి పట్టదురా!" ఆమె గట్టి గట్టిగా అరుస్తున్నది.

"అసలు నీకు ఎంత చేసినా ఇంతేనే.. ఇలాగే అరుస్తూనే వుంటావు. నీవు వొట్టి ఈడియట్ వే." "నీకు ఇగో ఎక్కువరా రాస్కెల్" అని ఆమె. "నీకు ఒళ్ళంతా బద్ధకమేనే నీ ఎంకమ్మా!'' అని అతను. వాళ్ళెందుకు అరుచుకుంటున్నారో గానీ.. వినే వాళ్ళకు బోలెడంత వినోదాన్ని పంచుతున్నారు.

"వారానికి రెండుమూడు రోజులు ఇది మాకు అలవాటయి పోయిందమ్మా..!" అని మొదలు పెట్టారు భాస్కరరావుగారు. "చూడ చక్కనిజంట. ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటారు. మొదట్లో అతను అటు వెళ్ళగానే ఇటు ఫోన్‌లో అతనితోనే మాట్లాడుతుండేది ఆమె. ఇప్పటిదాకా మాట్లాడుకున్నారు కదా! అంతసేటు మాటలు ఎక్కడనుండి వస్తాయో? అనుకునే వాడిని. వాళ్ళిద్దరి పనివేళలు వేరు. ఒకరికోసం ఒకరు ఎదురు చూస్తూ గడిపేవారు. కలవగానే గుమ్మం దగ్గరనుండే.. హగ్గులూ, హాయి డార్లింగ్‌ల్లాంటి పలకరింపులూ వుండేవి. వెళ్ళేటప్పుడు ఫ్లయింగ్ కిస్సులూ, టాటాలూ.. వుండేవి. ఫోన్లో కూడా ఇద్దరూ ఒకటే గుసగుసలు పోయేవారు. అప్పుడు వాళ్ళు దూరాన వున్నా దగ్గరలో వున్నా.. వాళ్ళ మనసులు సన్నిహితంగా వుండేవి కాబట్టీ.. ఎంత చిన్నగా మాట్లాడుకున్నా వినపడేవి. ఇప్పుడూ ఇద్దరూ ఎదురెదురుగా వున్నా వారి హృదయాల మధ్య అంతరం పెరిగిపోయి పెద్దగా అరుచుకుంటున్నారు." అని నిట్టూర్చారు. విస్తుబోయి వింటున్నది అలివేణి.

ఎంత బాగా చెప్పారు. ఆయన రిటైర్డ్ ప్రొఫెసర్. ఈ మధ్యే బాగా జబ్బు పడ్డారు. ఇప్పుడిపుడే కోలుకుంటున్నారు. విశాలి మామగారిని చాలా జాగ్రత్తగా చూసుకుంటుంది. తానూ అప్పుడప్పుడు కాస్సేపు విశాల దగ్గర గడిపి వెళు తుంటుంది. వాళ్ళ సంభాషణల్లో భాస్కరావు కూడా పాలు పంచుకుంటుంటారు.

"అసలు ఆ భాష చూసావా అమ్మా? అతను ఆమెను నీ ఎంకమ్మా, రాస్కెల్ అని తిడుతుంటాడు. ఆమె అతన్ని ఏంటిరా ఇడియట్, భేవకూఫ్.. అంటుంది. ఈ భాష వీళ్ళకు ఏ పెద్దలూ నేర్పలేదమ్మా! ఇప్పటి యువత సృజనే ఈ భాషంతా. మనం ఏమైనా చెప్పబోతే మనకు చాదస్తం అంటారు కదా!" నవ్వేసారు ఆయన.

అలివేణి ఆలోచనలో పడింది. వీళ్ళంటే చాలా చిన్న వాళ్ళు. ఇంకా జీవితం విలువ తెలియని వాళ్ళు. జీవితం నడి వయసులో వున్న శ్రీహర్ష ప్రవర్తన ఎలా వుంది. మనసంతా బాధగా వుంది. అంతలోనే.. ఆ జంట వున్న పోర్షన్ నుండీ ఏదో వస్తువులు విసురుకున్న శబ్దం.. తిట్లు అరుపులు ఎక్కువయ్యాయి.

# ఓ అబ్బాయి పెళ్లి కథ..!

"వివాహమన్నది మధ్యలో ఆరంభమైన ప్రయాణమే అయినా చివరి వరకు సాగేదే ఆ యానం. అలా మనతో కలసి నడవడానికి ఎక్కడో ఎవరో మనకోసం పుట్టే వుంటారన్న భావనే అద్భుతంగా  వుంటుంది కదూ!" సందీప్ అన్నాడు.

"అవును. ఒక నిర్ణయం మన జీవితాలను మార్చేస్తుంది కదూ?" నాటక ఫక్కీలో అన్నాడు మనోజ్. సందీప్, మనోజ్ బీటెక్‌నుండీ మంచి మిత్రులు. ఇపుడు రూమ్మేట్స్  కూడా.

"రేపు అమ్మా నాన్నా వస్తున్నారు మనోజ్. ఏవో సంబంధాలు  ఉన్నాయట. నువ్వు కూడా వుండాలి సుమా!"

"ఓ తప్పకుండా.. మై హూనా!"

"మగవాడినన్న బింకం చూపించడమేగానీ, ఈ పెళ్ళిచూపులు మనకు ఎంత మొహమాటంగా వుంటాయో కదూ! నీకు ఆ సమస్య లేదు. మీ మరదలు వున్నది కదా!"

"అవును కానీ, ఎందుకో నా కోసం ఆమె, ఆమె కోసం నేనూ అన్న భావన కలగడం లేదురా శాలినిని చూస్తుంటే.. వేరే సంబంధం చూడమని అమ్మకు చెప్పేసాను."

"అదేంటి మనోజ్! నువ్వు ఆ అమ్మాయిని కాదంటే మీ అత్తయ్యా, మామయ్య బాధపడరా?"

"లేదు సందీప్! నేను తనను కాదనడం కాదు. తానే నన్ను వద్దనుకుంటున్నది."

"ఓ సారీరా.. నువ్వేమి బాధపడకు మనోజ్! "

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sammeta+Umadevi+Kathanika lu**

* * *